ఐటీఐలలో అడ్మిషన్లకు దరఖాస్తులు

నస్పూర్, మే 18 : ఆగస్టు 2024 సెషన్ కోసం ఎన్‌సీవీటీ ప్యాట్రాన్ కింద వివిధ ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ ట్రేడ్స్‌లలో శిక్షణ పొందడానికి ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాలల్లో మొదటి దఫా అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ చందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి , 8వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఐటీఐ కోర్సుల్లో ప్రవేశం పొందడానికి అర్హులని తెలిపారు. జూన్ 10వ తేదీలోగా ఆన్‌లైన్‌లో ఐటీఐ. తెలంగాణ. జీవోవీ.ఇన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మందమర్రి రూరల్, మే18: మందమర్రి మండల ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో అడ్మిషన్ల కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ దేవానంద్ తెలిపారు. https://iti.telangana. gov.in వెబ్ సైట్ ద్వారా ఈ నెల 16 నుంచి జూన్ 10 వరకు రూ.100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో..

2024-05 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం కింద రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో జిల్లాకు 183 సీట్లు కేటాయించగా 1వ తరగతి నాన్ రెసిడెన్షియల్‌లో 91, 5వ తరగతి రెసిడెన్షియల్‌లో 92 సీట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు జూన్ 7వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా మంచిర్యాల పట్టణంలోని సాయిబాబా ఆలయం సమీపంలోని ఎస్సీ కళాశాల బాలుర వసతి గృహంలో సహాయ సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని తెలిపారు. జూన్ 11న నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో లాటరీ పద్ధతిన అభ్యర్థులను ఎంపిక చేస్తామని తెలిపారు.

వీరబ్రహ్మేంద్రస్వామికి పూజలు

కన్నెపల్లి, మే 18 : కన్నెపల్లిలోని విశ్వకర్మ ఆలయంలో శనివారం పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 331వ ఆరాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

స్కూల్ యూనిఫాంలను నాణ్యతగా కుట్టాలి

- మంచిర్యాల అదనపు కలెక్టర్ రాహుల్

సీసీసీ నస్పూర్, మే 18: మహిళా సాధికారతే లక్ష్యంగా స్వయం సహాయక సంఘాలకు అప్పగించిన ప్రభుత్వ స్కూల్ యూనిఫాంలు నాణ్యతగా కుట్టాలని మంచిర్యాల అదనపు కలెక్టర్ రాహుల్ సూచించారు. మున్సిపాలిటీలో మొత్తం 17 ప్రభుత్వ పాఠశాలలో 1296 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. దుస్తులు కుట్టే బాధ్యతను శ్రీవీణ ఎస్‌హెచ్‌జీ సభ్యురాలు నిరోషకు అప్పగించారు. నస్పూర్ మున్సిపాలిటీలోని సుందరయ్య కాలనీ ఏర్పాటు చేసిన యూనిఫాం కుట్టు సెంటర్‌ను శనివారం డీఈవో యాదయ్యతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నస్పూర్ మున్సిపాలిటీలో మెప్మా ఆధ్వర్యంలో ఎస్‌హెచ్‌జీ సభ్యుల చేత దుస్తులు కుట్టిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల ప్రారంభానికి ముందే విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఏకరూప దుస్తులను అందించాలన్నారు. మండల విద్యాశాఖ అధికారులు దుస్తుల తయారీని పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ బదావత్ రాజు, మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీశ్, మెప్మా టీఎంసీ శివరాత్రి నాగరాజు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నస్పూర్‌లో కుట్టు సెంటర్‌ను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్

జన్నారం మండలంలో..

జన్నారం, మే 18 : మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో మహిళ శక్తి కుట్టు మిషన్ కేంద్రాన్ని స్థానిక ఎంపీడీవో శశికళ ప్రారంభించారు. మండలంలోని అన్ని పాఠశాలకు చెందిన విద్యార్థుల యూనిఫామ్స్‌ను సకాలంలో తయారు చేసి అయా పాఠశాలకు అందించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రమేశ్, ఎంఈవో విజయ్‌కుమార్, ఏపీఎం బుచ్చన్న, కేంద్ర నిర్వాహకులు నాగలక్ష్మి, సునీత, సరోజన తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు

- మంచిర్యాల జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ

విత్తనాలు పంపిణీ చేస్తున్న డీఏవో సురేఖ, అధికారులు

భీమారం, మే 18 : 60 శాతం సబ్సిడీ పచ్చిరొట్ట, జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు సద్వినియోగించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ సూచించారు. మండల కేంద్రంలోని రైతు అగ్రోస్ సేవా కేంద్రంలో శనివారం రైతులకు పంపిణీ చేసి మాట్లాడారు. పచ్చి రొట్ట, జీలుగ విత్తనాలు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు. పంటలు వేసే ముందు పచ్చిరొట్టను సాగు చేసి కలియదున్నితే భూమిలో సేంద్రియ కర్బనం, నత్రజని అందడంతో రసాయన ఎరువులు వాడకం తగ్గించి భూములు సారవంతం చేసుకోవచ్చన్నారు. జీలుగ విత్తనాలకు 30 కేజీల బ్యాగుకు రైతు రూ. 1116 ఉంటుందన్నారు. రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, వ్యవసాయశాఖలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి మండల వ్యవసాయ శాఖ అధికారి కే మార్క్ గ్లాడ్‌స్టన్, ఏఈవో అరుణ్ కుమార్, రాజబాపు రెడ్డి, నర్ర గౌతం రెడ్డి, పాల్గొన్నారు.

జైపూర్, మే 18: జైపూర్ వ్యవసాయ కార్యాలయంలో సబ్సిడీపై జీలుగ విత్తనాలు ఉన్నట్లు ఏవో మార్క్ తెలిపారు.

రెబ్బెన మండలంలో..

రెబ్బెన, మే 18: రెబ్బెనలోని ప్రాథమిక సహకార సంఘంలో సబ్సిడీపై జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రెబ్బెన ఏవో మంజుల తెలిపారు. రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలతో కార్యాలయానికి రావాలని సూచించారు.

టీజీని అధికారంగా అమలు చేయాలి : కలెక్టర్

నస్పూర్, మే 18 : ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇకపై టీఎస్‌కు బదులుగా టీజీని అధికారికంగా అమలు చేయనున్నట్లు మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి సంస్థలు, ప్రభుత్వ సంస్థలు, అధికారిక పత్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, వెబ్‌సైట్‌లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ఇతర అధికారిక కమ్యూనికేషన్‌లో టీజీ అని తక్షణమే అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ శాఖల కార్యాలయాల బోర్డులపై వెంటనే అమలు చేయాలని, అధికార పత్రాల్లో టీజీ అని నమోదు చేయాలని సూచించారు.

గడువులోగా బియ్యాన్ని అందించాలి

- రైస్ మిల్లర్లకు ఆర్డీవో రాములు ఆదేశం

జన్నారం : మొర్రిగూడలో రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో రాములు

జన్నారం, మే 18 : రైస్ మిల్లు యజమానులకు ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం మేరకు గడువులోగా సీఎంఆర్ బియ్యాన్ని అందించాలని మంచిర్యాల ఆర్డీవో వీ రాములు తెలిపారు. శనివారం మండలంలోని పొనకల్, మొర్రిగూడ, కలమడుగు గ్రామాల్లోని రైస్ మిల్లులను తనిఖీ చేసి మాట్లాడారు. మిల్లులో వరి ధాన్యం నిల్వల రికార్డులను పరిశీలించారు. బియ్యాన్ని త్వరగా ప్రభుత్వానికి అప్పగించాలని సూచించారు. గడువులోగా అందించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి, ఆర్ఐ భాను చందర్, రైస్ మిల్ యజమానులు ఎర్ర నరేశ్, యాదగిరి స్వదేశీరావు, జక్కు శ్రీనివాస్ ఉన్నారు.

సీఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

తాండూర్, మే 18 : కస్టమ్ మిల్లింగ్ రైస్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రభుత్వం సూచించిన గడువులోగా సకాలంలో బియ్యం కోటాను ఎఫ్‌సీఐకి అందించాలని డిప్యూటీ తహసీల్దార్ వీవీఆర్‌కేడీ ప్రసాద్ మిల్లర్లను ఆదేశించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాండూర్ మండలం రేచిని గ్రామంలోని వాసవీమాత రైసుమిల్లులో గిర్ధావార్ మురళీధర్‌రావుతో కలిసి శనివారం ఆయన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా రైసుమిల్లుల్లో ఉన్న ధాన్యం, బియ్యం నిలువల వివరాలను పరిశీలించారు. సీఎంఆర్ బియ్యం ఇవ్వని మిలర్లపై చర్యలు తీసుకుంటామని, ఆ మిల్లులను బ్లాక్ లిస్టులో పెడుతామని డీటీ హెచ్చరించారు. అనంతరం గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి అధికారులు, సిబ్బంది, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఎంపీటీసీ మొగిలి శంకర్, మిల్లు యజమాని కొడిప్యాక రంజిత్, ఏఈవో ధనలక్ష్మి, పీఏసీఎస్ సిబ్బంది వెంకటేశ్, తదితరులు ఉన్నారు.

తాండూర్: రేచిని రైస్‌మిల్‌లో తనిఖీలు చేస్తున్న డీటీ ప్రసాద్

పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

నస్పూర్, మే 18 : బెల్లంపల్లి పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న అభ్యాస పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యార్థి నాయకులు సల్మాన్‌పాషా, అఖిల్, కల్యాణ్, రాజు శనివారం డీఈవోకు వినతి పత్రం అందించారు. రేకుల షెడ్డులో పాఠశాల నిర్వహిస్తూ తల్లిదండ్రుల నుంచి అడ్మిషన్లు చేస్తున్నారని ఈ పాఠశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎంసెట్‌లో సీవోఈ విద్యార్థులకు ర్యాంకులు

జే ప్రణయ్ వీ అఖిల్ ఎం.శివకృష్ణ

బెల్లంపల్లి రూరల్, మే 18: బెల్లంపల్లి సీవోఈ విద్యార్థులు ఎంసెట్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించారు. కళాశాల నుంచి బైపీసీ విభాగంలో 24 మంది పరీక్ష రాయగా 23 మంది క్వాలిఫై అయ్యారు. వీరిలో జుమ్మిడి ప్రణయ్ (4885) ర్యాంకు సాధించి టాపర్‌గా నిలిచారు. ఎం శివకృష్ణ (7123), యార్కర్ నిఖిత్ (17928), గోమాస అఖిల్ (18578) ర్యాంకులను సాధించినట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు శనివారం తెలిపారు. ఎంపీసీ విభాగంలో 38 మంది పరీక్ష రాయగా 37 మంది క్వాలిఫై అయ్యారు. వీరిలో వెలుతురు అఖిల్ (17133) ర్యాంకుతో కళాశాల టాపర్‌గా నిలిచారు. వీరిని ప్రిన్సిపాల్ సైదులుతో పాటు అధ్యాపకులు పిన్నింటి రాజ్‌కుమార్, శ్రీరామవర్మ, మిట్ట రమేశ్, చంద లక్ష్మీనారాయణ, శోభ, కట్ల రవీందర్, అనుముల అనిరుధ్, ఆకినెపల్లి రాజేశ్, సుంకరి అర్జున్, ఎండీ లతీఫ్, సిబ్బంది సుమేందర్, తేజస్వీలు అభినందించారు.

వాసవీ కన్యకా పరమేశ్వరీ జయంతి

చెన్నూర్, మే 18: చెన్నూర్‌లోని ఆర్యవైశ్య సంఘ భవనంలో ఆర్యవైశ్యుల కుల దైవమైన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా రాత్రి అమ్మవారిని పట్టణంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

దండేపల్లి, మే18: దండేపల్లిలో శనివారం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ కన్యకా పరమేశ్వరీ జయంతిని ఘనంగా నిర్వహించారు. అమ్మవారి చిత్ర పటం వద్ద సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు.

రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

- అదనపు కలెక్టర్‌కు వినతి

వినతి పత్రం ఇస్తున్న బీసీ హక్కుల సమితి నాయకులు

నస్పూర్, మే 18 : కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచి, వాటిని ఏబీసీడీలుగా వర్గీకరించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌కు వినతి పత్రం అందించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రిజర్వేషన్లను పెంచాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్ముల శ్రీనివాస్, మామిడిశెట్టి వెంకటేశ్, మహేందర్, రాజు, రాజశేఖర్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నెన్నెల, మే 18: 11 కేవీ విద్యుత్ లైన్ల వెంట చెట్ల కటింగ్ ఉన్నందున ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని నెన్నెల విద్యు త్ ఏఈ మల్లయ్య తెలిపారు. నెన్నెల సబ్ స్టేషన్ నుంచి రంగపేట పేట వరకు 11 కేవీ లైన్ వెంట ఆవుడం సబ్ స్టేషన్ నుంచి ఆదిలాపేట వరకు ఉన్న లైన్ వెంట మెయింటనెన్స్ పనులు చేపడుతున్నామని ఏఈ తెలిపారు. రెండు సబ్ స్టేషన్ల పరిధిలో ఆదివారం ఉదయం 9 గంటలనుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అంతరాయం ఏర్పడుతున్నందున వినియోగదారులు సహకరించాలని కోరారు.

కాసిపేట మండలంలో..

కాసిపేట,మే 18 : కాసిపేట మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు కాసిపేట విద్యుత్ శాఖ ఏఈ స్వర్ణలత తెలిపారు. దేవాపూర్, కోమటిచేను, ధర్మారావుపేట ఫీడర్లలో మరమ్మతుల కారణంగా కాసిపేట మండలంలో కాసిపేట, చిన్న ధర్మారం, ముత్యంపల్లి, కొండాపూర్ గ్రామాలు మినహా మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

మంచిర్యాల పట్టణంలో

మంచిర్యాలటౌన్, మే 18: మంచిర్యాల పట్టణంలోని ఏసీసీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఈ నెల 19న ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు టౌన్ 2 పరిధిలోకి వచ్చే ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ రాజశేఖర్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

కన్నెపల్లిలో..

కన్నెపల్లి, మే 18 : కన్నెపల్లి 33 కేవీ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ బాపు తెలిపారు.

వేమనపల్లిలో..

వేమనపల్లి, మే 18 : విద్యుత్ మరమ్మతుల కారణంగా లక్ష్మీపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ దీక్షిత్ తెలిపారు.

కనుల పండువగా హనుమాన్ పడిపూజ

పూజలు చేస్తున్న కౌన్సిలర్ గాదె సత్యం జ్యోతి దంపతులు

మంచిర్యాల ఏసీసీ, మే 18: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 23 వ వార్డు కౌన్సిలర్, మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం జ్యోతి వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రాంనగర్ తన గృహంలో ఏర్పాటు చేసిన హనుమాన్ స్వామి పడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామికి పూజారులు సరాఫ్ రాజగోపాల్, ఇతర అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు రాజకుమారి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆంజనేయ స్వామి భక్తులకు బిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, స్థానిక కాంగ్రెస్, బీఆర్ఎస్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, భక్తులు, మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

నర్సరీల పరిశీలన

నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో సత్యనారాయణ

సిర్పూర్(టీ), మే 18 :మండలంలోని చీలపల్లి, మేడిపల్లి గ్రామాల్లోని నర్సరీలను శనివారం ఎంపీడీవో సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీకి కేటాయించిన మొక్కల్లో 100 శాతం బతికించాలన్నారు. నీటిని అందిస్తూ సంరక్షించాలని సూచించారు. అందించాలని కార్యదర్శులను ఆదేశించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు రాహుల్, సాయికృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ భీంరావ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ భాను ప్రకాశ్

కాగజ్‌నగర్, మే 18: కాగజ్‌నగర్ మండలంలోని సార్సాల గ్రామం లో స్పర్శ ఫౌండేషన్, పేపర్ మిల్లు ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు, మందులు అందించారు. డాక్టర్ భానుప్రకాశ్ ఆధ్వర్యంలో వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో పేపర్ మిల్లు ప్రతినిధి తుమ్మ రమేశ్ రావు, నాగేశ్వర్ రావు, శివకుమార్, స్పర్శ ఫౌండేషన్ మేనేజర్ రీణ బివాల్, వైద్య సిబ్బంది రేఖా, శ్రీవాణి, విజయ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కరాటే, డ్యాన్స్‌లో శిక్షణ

విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న మాస్టర్ రమేశ్ రాజా

మందమర్రి రూరల్, మే 18: పట్టణంలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో వేసవి సెలవుల్లో భాగంగా విద్యార్థులకు డ్యాన్స్, కరాటేలో శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణను మందమర్రి పట్టణ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శిక్షకుడు రమేశ్ రాజా సూచించారు. చిన్న వయసు నుంచే కరాటే శిక్షణతో ఆత్మవిశ్వాసం పెంచుకోవచ్చని, మనోధైర్యం పెరుగుతుందని వారు పేర్కొన్నారు.

విద్యార్థులకు వేసవి శిబిరం

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సంస్థ ప్రతినిధి పల్లె వెంకన్న

దహెగాం, మే 18 : మండలంలోని చౌక పంచాయతీలో శనివారం విద్యార్థులకు వేసవి శిబిరం నిర్వహించారు. రూమ్ టూ రీడ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో విద్యార్థులకు పఠన శక్తిని పెంపొందించే పలు రకాల అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి పల్లె వెంకన్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సింగరేణి

ఎస్టీపీపీ అధికారి ఆత్మహత్యపై విచారణ చేయాలి

- అధికారుల సంఘం నాయకుల డిమాండ్
- శ్రీరాంపూర్ ఇన్‌చార్జి జీఎంకు వినతి

ఇన్‌చార్జి జీఎంకు వినతి పత్రం ఇస్తున్న అధికారులు

శ్రీరాంపూర్, మే 18 : శ్రీరాంపూర్ ఏరియా ఎస్టీపీపీలో ఇంజినీర్‌గా పనిచేసే ఎస్ఈ కిరీటి ఆత్మహత్య ఘటనపై సింగరేణి యాజమాన్యం విచారణ చేయించాలని కోరుతూ శనివారం శ్రీరాంపూర్ ఏరియా ఇన్‌చార్జి జీఎం శ్రీనివాస్‌కు ఏరియా అధికారుల సంఘం ప్రతినిధులు వినతి పత్రం ఇచ్చారు. శ్రీరాంపూర్ ఏరియా సీఎంవోఏఐ ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి గౌస్‌పాషా, ఏఎస్‌వో మురళీధర్ మాట్లాడుతూ పని ఒత్తిడి, విజిలెన్స్ అధికారుల విచారణ పేరుతో వేధించడంతోనే ఆత్మహత్య చేసుకొని మృతి చెందుతున్నట్లు అధికారి కిరీటి తన లేఖలో పేర్కొన్నారని తెలిపారు. ఒక అధికారి పని ఒత్తిడి, వేధింపులతో మృతి చెందడాన్ని తీవ్రంగా భావిస్తున్నామన్నారు. సరైన వసతులు లేకున్నా, సంస్థ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న అధికారుల పరిస్థితిని అర్థం చేసుకోకుండా అనాలోచిత చర్యలతో అధికారులు ఆత్మవిశ్వాసం దెబ్బతిని సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతపై ప్రభావం చూపుతుందన్నారు. అధికారి కిరీటి ఆత్మహత్యపై విచారణ జరిపించి, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుదీర్ఘకాలంగా విజిలెన్స్ విభాగంలో పనిచేస్తున్న వారిని బదిలీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అధికారుల తీరు మార్చుకోవాలి

ఇంజినీరింగ్ సెక్షన్‌ను పరిశీలిస్తున్న నాయకులు

శ్రీరాంపూర్, మే 18 : సింగరేణిలో అధికారులు పనితీరు మార్చు కోవాలని, కార్మికులకు వసతులు కల్పించాలని ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు జే శంకర్‌రావు డిమాండ్ చేశారు. శనివారం శ్రీరాంపూర్ ఎస్ఆర్పీ 1గనిని సందర్శించి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంటు రూంను శుభ్రంగా ఉంచాలని, గనిలో గాలి, వెలుతురు కల్పించాలని, టూల్ బక్స్‌లూ ఏర్పాటు చేయాలని, మ్యాన్‌రైడింగ్ వద్ద సమస్యలు పరిష్కరించాలని, రెస్ట్ హాల్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. క్యాంటీన్‌లో మెరుగైన సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షుడు కలవేణ శ్యాంకుమార్, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జి తిరుపతిరాజు, కేంద్ర కార్యదర్శులు కాల్వ శ్రీనివాస్, తోకల వెంకటస్వామి, జీవన్‌రావు, వెంకటేశ్వర్లు, పిట్ కార్యదర్శి మద్దెల వెంకటేశ్, నాయకులు సతీశ్, తిరుపతి రావు, కొట్టె వెంకటేశ్ పాల్గొన్నారు.

యోగా శిక్షణ శిబిరం

గోలేటి సింగరేణి హైస్కూల్‌లో యోగా చేస్తున్న చిన్నారులు

రెబ్బెన, మే 18:రెబ్బెన మండలం గోలేటిటౌన్‌షిప్ లో గల సింగరేణి ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జిల్లా యువజన క్రీడ శాఖ ఆధ్వర్యంలో యోగా కోచ్ కేసరి అలేఖ్య శిక్షణ లో ఉచితంగా నిర్వహించే సమ్మర్ యోగా క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని యోగాసన్ స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కేసరి ఆంజనేయులుగౌడ్, ప్రధాన కార్యదర్శి కొలిపాక కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు భాస్కర్, కోశాధికారి ఓదెలు కోరారు. ప్రతి రోజూ సాయంత్రం 5.30 గంటల నుండి 6.30గంటల వరకు ఈ నెల 31వ తేదీ వరకు కొనసాగుతుందని ఆసక్తి కలిగిన విద్యార్థులు యోగా శిక్షణలో పాల్గొనాలని సూచించారు.

క్రీడా స్ఫూర్తితో రాణించాలి

నవేగాంలో విజేత జట్టుకు బహుమతి అందిస్తున్న నిర్వాహకులు

రెబ్బెన, మే 18: క్రీడా స్ఫూర్తితో రాణించి పతకాలు సాధించాలని క్రీడాకారులకు నవేగాం మాజీ సర్పంచ్ వడ్డె మాధవి సూచించారు. నవేగాం గ్రామంలో వడ్డె నారాయణరావు స్మారక క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా శనివారం ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. నవేగాం లెజెండ్ జట్టుపై ఎడవెల్లి బాయ్స్ జట్టు గెలిచింది. ఇరు జట్లకు ప్రథమ, ద్